www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 5 నవంబర్ 2022
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



ప్రతి కుటుంబానికీ ఆర్థిక చేయూత



ఆదుర్రులోసమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - మామిడికుదురు
వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిందని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. ఆదుర్రులో గడప గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమం లో ఆయన ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు ఎంఎల్‌ఎ కు విన్నవించారు. కార్యక్రమంలో సర్పంచ్ బళ్ళ శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యుడు గెద్దం మహాలక్ష్మమ్మ, జె.వాసు, తులా గోపాలకృష్ణ, పిచ్చుక శివ నాగ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు

ప్రజాశక్తి-అమలాపురం
అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేసేం దుకు స్థానిక సంస్థల ప్రజాప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని బిసి సంక్షేమం, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి సిహెచ్ వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు నూతనంగా ఏర్పడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) తొలి సమావేశం ఎంపీ చింతా అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మంత్రి వేణుగోపాలకృష్ణ, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంపీ చింత అనురాధ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, ఎంఎల్‌ఎ వి.జోగేశ్వరరావు జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపా లరావు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటుతో అమలు కాపాడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన- అర్బన్, గ్రామీణ , గృహ నిర్మాణాలు వైద్యం విద్య గ్రామీణ నీటి సరఫరా వ్యవసాయం సర్వ శిక్ష అభియాన్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామీణ నీటి సరఫరా, పారి శుద్ధ్యం, దీన్ దయాళ్ ఉపాధ్యాయ జాతీయ ఆరోగ్య మిషన్ తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది.

ఇథనాల్ ప్లాంట్‌తో రైతులకు లబ్ధి

500 మందికి ఉద్యోగ అవకాశాలు : శంకుస్థాపన సభలో సిఎం జగన్



ఇథనాల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, గోకవరం
వర్షాలు, వాతావరణ పరిస్థితుల కారణంగా బియ్యం విరిగిపోయినా, చెడిపోయినా కూడా ఈ పంటలకు సరైన ధర అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్రంలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతోందని సిఎం జగన్ తెలిపారు. ఇథనాల్ ప్లాంట్‌తో రైతులకు మరింత లబ్ధి చేకూరనుందని ప్రకటించారు. పంట పండించిన ఏ ఒక్క రైతు నష్టపోకుండా చూడటమే ప్రభుత్వ అంతిమ ధ్యేయమని వివరించారు. గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి వద్ద రూ.270 కోట్లతో టెక్ మహీంద్ర గ్రూప్‌నకు చెందిన అస్సాగో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్న బయో ఇథనాల్ యూనిట్ నిర్మాణ పనులకు టెక్ మహీంద్ర సిఇఒ గుర్నానీతో కలిసి సిఎం శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లా డారు. ఇథనాల్‌ను ప్లాంట్‌తో రైతులు, నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 2 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఏర్పాటయ్యే ఈ ప్లాంట్‌లో బ్రోకెన్ రైస్‌తో ఇథనాల్ తయారీ చేస్తారని తెలిపారు. పాడైపోయిన ఆహార ధాన్యాలు, నూకలు, వ్యవసాయ ఉత్పత్తుల అవ శేషాలు వినియోగిస్తారన్నారు. ఇథనాల్‌తో పాటు పశువుల దాణా, చేపల మేతకు ఉపయోగపడే ప్రోటీన్ ఫీడ్‌ను బై ప్రొడక్ట్ కింద ఉత్పత్తి చేస్తారని పేర్కొన్నారు. వర్షం కారణంగా రంగు మారిన ధాన్యానికి కూడా ఫ్యాక్టరీ వల్ల మంచి ధర లభిస్తుందని సిఎం తెలిపారు. స్థానిక ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు విజ్ఞప్తి మేరకు ఏలేరు కుడి కాలువ నిర్మాణం కోసం రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కాలువ పనులతో 15 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు.

రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి
రాజమహేంద్రవరానికి సమీపంలోని ఎపిఐఐసి ఇండస్ట్రియల్ పార్క్‌లో 20 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్ ద్వారా రోజుకు 200 కిలోలీటర్ల బయో ఇథనాల్ ఉత్పత్తి అవుతుందని సిఎం జగన్ వివరించారు. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 100 మందికి, పరోక్షంగా 400 మందికి ఉపాధి లభించనున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్‌ను జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పద్ధతిలో కట్టడం వల్ల కాలుష్యానికి కూడా అవకాశాలు చాలా తక్కువగా ఉంటుందన్నారు.

దేశంలో ముడి చమురు దిగుమతుల బిల్లును తగ్గించుకోవడంతో పాటు హరిత ఇంధన వినియోగాన్ని పెంచడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. 2025-26 నాటికి ప్రతి లీటరు పెట్రోల్‌లో 20 శాతం బయో ఇథనాల్ మిశ్రమం కలపడాన్ని తప్పనిసరి చేస్తూ ఇటీవలే కేంద్రం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ప్రస్తుతం లీటరు పెట్రోల్‌లో 8.41 శాతం ఇథనాల్ మిశ్రమం ఉంటుందని వివరించారు. కోటి లీటర్ల ఇథనాల్‌ను వినియోగించడం ద్వారా 20 వేల టన్నుల కర్బన ఉద్గారాల తగ్గుతున్నట్లు పలు పరిశీలనల్లో వెల్లడైందన్నారు. దీంతో ఇథనాల్ ఉత్పత్తి రంగంలో ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. దీంతో అనేక సంస్థలు ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు



సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

పెట్టడానికి ముందుకొస్తున్నట్లు సిఎం జగన్ వివరించారు. కార్యక్రమంలో మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, తానేటి వనిత, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీలు భరత్‌రామ్, అనురాధ, వంగా గీతా, ఎంఎల్ఎలు జ్యోతుల చంటిబాబు, చిర్ల జగ్గిరెడ్డి, కురసాల కన్నబాబు, సత్తి సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హరిత ఇంధన రంగంలో అగ్రగామిగా ఎపి

- సిఇఒ గుర్నానీ
భూ కేటాయింపుల నుంచి అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందని అస్సాగో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశీష్ గుర్నానీ తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా హరిత పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. భవిష్యత్‌లో ప్రత్యామ్నాయ ఇంధన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్లాంట్‌లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఈఓ ప్రకటించారు.

'టిడ్కో' రుణాల మంజూరులో జాప్యం వద్దు

ప్రజాశక్తి -అమలాపురం
టిడ్కో గహాల లబ్ధిదారులకు రుణాలు ఇవ్వడంలో జాప్యం జరగకూడదు అని కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వివిధ బ్యాంకు అధికారులను ఆదేశించారు . శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో టిడ్కో గృహాలు, జగనన్న తోడు, పిఎం స్వానిధి లకు సంబంధించి బ్యాంకు లు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయం మీద జిల్లా లోని వివిధ బ్యాంకు అధికారుల్లో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలకు రుణాలు మంజూరు చేసేటప్పుడు బ్యాంకు అధికారులు ఎస్ఎల్‌బిసి మార్గదర్శకాలను పాటించాలని, లబ్ధిదారులకు రుణాలు ఇవ్వడానికి లబ్ధిదారుని లోన్ నిష్క్రమణ వయస్సు గరిష్టంగా 70 సంవత్సరాలు లబ్ధిదారుడు డిఫాల్టర్ అయితే తప్ప సిబిల్ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకోకూడదని చెబుతున్నాయని ఈ విషయాన్ని దృష్టి లో ఉంచుకుని సాధ్యమైనంత మందికి రుణాలు మంజూరు అయ్యే విధంగా చూడాలని సూచించారు. కొన్ని చోట్ల రుణాలు మంజూరైనా ప్రాసెసింగ్ కేంద్రాల్లో నెలల తరబడి జాప్యం జరుగుతోంది అని జాప్యం జరగకుండా సంబంధిత బ్యాంకు అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిన ప్రాసెస్ అయ్యే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు, వివిధ బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

అకాల వర్షంతో రైతుల ఇక్కట్లు

ప్రజాశక్తి -మండపేట
మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం కురిసిన వర్షానికి రైతులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఇటీవల కాలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఆలమూరు డివిజన్ పరిధిలోని మండపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో 42 వేల ఎకరాల్లో 13,670 మంది రైతులు వరి పంటను సాగు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సాగులో 95 శాతం రైతులు స్వర్ణరకం సాగుచేశారు. గత రెండు సీజన్లలో భారీ వర్షాలతో వరి పంటకు నష్టం వాటిల్లింది. ఈ సీజన్‌లో దిగుబడి వస్తే చేసిన అప్పులు కొంత మేరకు తీరుతా యని అను కుంటే అకాల వర్షంతో ఇబ్బం దుల కు గురిచేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.



బరకాలు కప్పుతున్న రైతులు



సురేష్ దంపతులనుసత్కరిస్తున్న దృశ్యం

అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ప్రజాశక్తి-ఐ.పోలవరం
మురమళ్ల వీరేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్ట్ కి శుక్రవారం అదే గ్రామా నికి చెందిన బోణం సురేష్ దంపతులు రూ.50వేలు ఆలయ చైర్మన్ పెన్మత్స వాసు రాజు, ఇఒ మాచిరాజు లక్ష్మీ నారాయణలకు విరాళంగా అందజేశారు. దాతను ఆలయ మర్యాదలతో ప్రత్యేక దర్శనం సత్కరించారు. కార్యక్రమంలో లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ గంగబాబు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఇ-క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి -కాట్రేనికోన
రైతులందరూ తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఇ-క్రాప్ పంట నమోదు పై సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ నెలాఖరు లోపల నారుమళ్లను పూర్తి చేయాలన్నారు. ఇ-క్రాప్ పంట నమోదులో మార్పులు చేర్పులు ఉంటే ఆర్‌బికెల్లో సరిచూసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

కార్టూ'నిజం'



అక్రమ అరెస్టులు, అడ్డగోలు ఆంక్షలు, అడ్డుకోవడాలు, నిర్బంధాల్లేని సార్..!!

పలు చోట్ల 'ఫ్యామిలీ-ఫిజీషియన్' ప్రారంభం

ప్రజాశక్తి -యంత్రాంగం
జిల్లాలో పలుచోట్ల ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

మండపేట గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం అర్తమూరు పంచాయతీ కార్యాలయంలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ఆమె ప్రారంభించారు.



ముంగండలో ఫ్యామిలీ పిజిషియన్ కార్యక్రమం

కార్యక్రమంలో వైద్యులు బి.ప్రసాద్, కార్యదర్శి భీమేశ్వరి, ఎం.ఎల్. తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు(పి.గన్నవరం)** వైసిపి ప్రభుత్వం, ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా ఇంటి వద్దకే వైద్యం అందిస్తుందని ముంగండ సర్పంచ్ కుసుమ చంద్రకళ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నాగుల్లంక పిహెచ్‌సి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. అంబాజీపేట వైద్యాధికారి కెఎన్.శ్రీనివాస్ మొబైల్ యూనిట్ వైద్యాధికారి టి.గణేష్‌లు అన్ని వ్యాధులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో ముంగండ ఆరోగ్య కేంద్ర సిబ్బంది సిహెచ్ఒ ఎం.రవికుమార్, దుర్గాబాయి, మరియమ్మ, రంగనాథ్, రామారావు, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** కాపవరంలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో భాగంగా వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సర్పంచ్ యనమదల మంగాదేవి ప్రారంభించారు. ముఖ్య అతిథి పాల్గొన్న ఎంపిటిసి రెడ్నం సతీష్ మాట్లాడారు. కార్య క్రమం లో పిల్లి బాలసుబ్రహ్మణ్యం, వెంటపల్లి శాంతి, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** అల్లవరం మండలం



ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభిస్తున్న అర్తమూరు సర్పంచ్ అన్నపూర్ణ

కొమరగిరిపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం-3 నందు సర్పంచ్ రాకాపు విజయలక్ష్మీ వైఎస్ఆర్ హెల్త్ ఫిజీషియన్ క్యాంప్ ప్రారంభించారు.



కాపవరంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం



నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

విద్యార్థి మృతి బాధాకరం

ప్రజాశక్తి -కాట్రేనికోన
దొంతికుర్రు జెడ్‌పి హైస్కూల్లో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో విద్యార్థి యడ్ల నవీన్ మృతి బాధాకరమని మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం అధ్యక్షురాలు పుణ్యమంతుల రజిని పేర్కొన్నారు. శుక్రవారం నవీన్ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ప్రమాదానికి కారణమైన వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జంగా తనుజ, బీర ప్రమీల, ఈతకోట గౌరీ, కటికల రమణ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న హసన్‌బాద సర్పంచ్ సతీష్‌రావు

ఉపాధి హామీపై గ్రామసభలు

ప్రజాశక్తి -రామచంద్రపురం
హసన్‌బాదలో ఉపాధి హామీ పథకం పనులపై గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహి ంచారు. సమావేశానికి ముందు ఓదూరు సర్పంచ్ బుంగ మేరీ ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం గ్రామ సభలో హసన్‌బాద సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ బాబు గ్రామంలో చేయబోయే పనులు గురుంచి వివరించారు. పాటించవలసిన నియమాలు గురించి ఎపిఒ అరుణ తెలిపారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, సెక్రటరీ భాస్కర లక్ష్మి గ్రామంలో చేయాల్సిన పనులు తెలియజేశారు విఆర్ఒ సూర్యకుమారి పంచాయతీ, సచివాలయం, రెవెన్యూ, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్స్, వార్డ్ సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అన్నాయిపేటలో..

రామచంద్రపురం అన్నాయిపేట గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ పెమిరెడ్డి దొరబాబు అధ్యక్షతన ఉపాధి హామీ పథకం పనులపై గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ గుర్తించడం జరిగిందని ఉపాధి కూలీలు పనులను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఎపిఒ అరుణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా ఉపాధి హామీ పనులను గుర్తించి తద్వారా అనుమతులు తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు శాకా బాబి, ఉపసర్పంచ్ సభ్యులు తోట శ్రీనివాన్, గ్రామ పెద్దలు రావూరు సుబ్బారావు, రామకృష్ణ, వెంకటరత్నం, రాంబాబు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అన్నాయిపేట సర్పంచ్ దొరబాబు

సిసి రోడ్డు నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి-మండపేట
పట్టణంలోని 20వ వార్డు వైస్సార్ కాలనీలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మునిసిపల్ చైర్పర్సన్ పతివాడ నూకదుర్గా రాణి, వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పురపాలక సంఘం సాధారణ నిధులు రూ.22.70 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగకుండా నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈమె వెంట కాలనీ కార్యకర్తలు మందపల్లి సూరిబాబు,పేరూరి మాధవి,పిన్నెడ్డి కపావతి,కాంట్రాక్టరు కట్టుమేను ప్రవీణ్ కష్ణ, మున్సిపల్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వర్మీ కంపోస్ట్ తయారీకి చర్యలు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం
ప్రతి పంచాయతీలో చెత్త నుంచి సంపద కేంద్రాల ద్వారా వర్మి కంపోస్టు తయారీకి చర్యలు తీసుకున్నట్లు ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి తెలిపారు. భీమనపల్లిలో చెత్త నుంచి సంపద కేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పెట్టా నాగేశ్వరరావు తో కలిసి ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే సంపాద కేంద్రంలో ఎంపిడిఒ గౌరీ కుమారి మొక్కలు నాటారు.

సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి -ఆత్రేయపురం
గోదావరి మధ్య డెల్టా పరిధిలో పంట పొలాల రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు గోదావరి హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. శుక్రవారం ధవళేశ్వరం కాటన్ బ్యారేజి బొబ్బర్లంక వద్ద మధ్య డెల్టా స్కవర్ స్లూయిస్ ఆపరేషన్ చేపట్టి స్కవర్ స్లూయిస్ గేట్లు స్విచ్ ఆన్ చేసి గేట్లు ఎత్తి సుమారుగా 4,800ల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, కందికట్ల నాగలక్ష్మి ఎఇ సాయి కుమార్, అద్దంకి సాయిరాం, లాకు సూపరింటెండెంటు బ్రహ్మజీ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల వేగవంతానికి కృషి

ప్రజాశక్తి - ఆలమూరు
మొదటి దశ గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కషి చేయాలని కొత్తపేట ఆర్‌డిఒ ఎం.ముక్కంటి తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల అధికార యంత్రాంగంతో భవన నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న ఆలమూరు ఎర్ర కాలనీ (చిర్ల జగ్గిరెడ్డి కాలనీ)లో గృహ నిర్మాణాలు వేగంగా నిర్మించేందుకు అధికారులు ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. డిసెంబర్ నాటికి అన్ని గృహ నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాలు ఏఏ దశల్లో ఉన్నాయో అధికారుల నుంచి ఆర్‌డిఒ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, తహశీల్దార్ లక్ష్మీపతి, ఎంపిడిఒ జాన్ లింకన్, గృహ నిర్మాణ శాఖ డిఇ శ్రీనివాస ప్రసాద్, ఎఇ డి.శ్రీనివాసు, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ పోసమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న ఆర్‌డిఒ ముక్కంటి

నెట్‌బాల్ విజేతలకు అభినందలు


ప్రజాశక్తి-రావులపాలెం
ఇటీవల విజయవాడలో జరిగిన 8వ ఇంటర్ డిస్ట్రిక్ నెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు చిర్రా చాందిని, రావూరి తరుణ్ సింధు, దాసరి ధనసాయి దీపిక, మోటూరి మానస, బడుగు చందన పాల్గొని తతీయ స్థానం సాధించారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాలకృష్ణ, అధ్యాపకులు రమణ, నారాయణరావు,శ్రీనివాసరావు లు అభినందించారు.



క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులు

శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం
రావులపాలెం సర్కిల్ కార్యాలయం పరిధిలో గల గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ నక్క రజనీకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ విజిట్ చేశారు. రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బందికి పలు సూచన ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు తారాసపడితే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. గ్రామాలలో ఎవరైనా దూరప్రాంతాలకు వెళ్లినప్పుడు తమ విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు



రికార్డులు పరిశీలిస్తున్న సిఐ



సిఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వెంకన్నబాబు

సిఎంను కలిసిన వెంకన్నబాబు

ప్రజాశక్తి -మండపేట
తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో గుమ్మళ్లదొడ్డిలో అస్సాగో ఇండస్ట్రియల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇథనాల్) పరిశ్రమకు శంకుస్థాపనకు విచ్చేసిన సిఎం జగన్‌ను వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సిఎంకు పుష్పగుచ్ఛాన్ని అందించి ఆయనతో కొద్దిసేపు మాట్లాడారు. **అమలాపురం** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని గుమ్మళ్లదొడ్డి విచ్చేసిన సిఎం జగన్‌ను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అమలాపురం ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు సిఎం జగన్‌ను కలిసి శాలువాతో సత్కరించారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నాడు-నేడు నిర్మాణాలు

ప్రజాశక్తి - ఆలమూరు
కార్పొరేట్ పాఠశాల్లకు దీటుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు-నేడు కార్యక్రమంలో సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణాలు రాష్ట్రం ఆదర్శవంతంగా నిలుస్తోందని సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అన్నారు. చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం ప్రభుత్వ పాఠశాల్లో సుమారు రూ.65 లక్షలతో నిర్మిస్తున్న ఐదు గదుల నిర్మాణపనులను శుక్రవారం జెఇ రాంజీతో కలిసి ఆయన పరిశీలించారు.

కిడ్నాప్ కేసులో నలుగురు అరెస్టు

మామిడికుదురు : నగరం గ్రామంలో వివాహిత కిడ్నాప్ కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి శుక్రవారం కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ ఎస్.కె.జానీభాషా తెలిపారు. మగటపల్లికి చెందిన సరెళ్ల సాయినందిని, కె.దుర్గాప్రసాద్ ప్రేమికులు. వీరు ఈ ఏడాది అక్టోబర్ 14న భద్రాచలంలో వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని యువతి కుటుంబ సభ్యులు అదే నెల 26న రాజోలు నుంచి మగటపల్లి వస్తున్న జంటతో పాటు ప్రసాద్ తల్లిపై దాడి చేసి నందినిని కిడ్నాప్ చేశారు. భర్త కిడ్నాప్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్, సిసి ఫుటేజీల ఆధారంగా నందిని పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక ఇంట్లో ఉన్నట్లు గుర్తించారు. ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. ఇరువురితో మాట్లాడారు. భర్త వద్దే ఉంటానని నందిని పేర్కొనడంతో కిడ్నాప్‌నకు పాల్పడిన నలుగురిని అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

దస్త్రాలు లేని వాహనదారులకు జరిమానా

అమలాపురం : దస్త్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న 14 మందిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చగా సివిల్ కోర్ట్ జడ్జి దీపా దైవకృప ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున జరిమానా విధించారని ఎస్ఐ ఎస్.శివప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారందరికీ ఎస్ఐ అవగాహన కల్పించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ చిట్టిబాబు ఉన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో ఇంటర్‌లో అడ్మిషన్

అమలాపురం : మురమళ్లకు చెందిన వారణాసి నాగసాయి రమ్య అనే విద్యార్థినికి కలెక్టర్ ఆదేశాలతో విద్యానిధి కళాశాలలో ఇంటర్‌లో అడ్మిషన్ ఇచ్చారు. రమ్య తండ్రి సత్యనారాయణ 15 రోజుల క్రితం చనిపోయారు. విద్యార్థిని ఆలనాపాలనా చూసేవారు లేరు. దీంతో గ్రామ పెద్దలు గత నెల 31న జరిగిన స్పందనలో కలెక్టర్‌కు అర్జీ పెట్టారు. దీనికి స్పందించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలతో ఐసిడిఎస్ ద్వారా విద్యార్థినిని బాలసదనానికి అప్పగించారు. రమ్య పదోతరగతి పూర్తి చేసుకుని ఇంటర్ విద్య కోసం కలెక్టర్‌ను అభ్యర్థించింది. ఈ మేరకు పట్టణంలోని విద్యానిధి జూనియర్ కళాశాలలో బైపిసి గ్రూపులో యాజమాన్యం సీటును కేటాయించింది. ఈ కార్యక్రమంలో కామర్స్ పీఠం ప్రతినిధి దుర్గారావు, విద్యానిధి సంస్థల అధినేత నాయుడు, ప్రిన్సిపల్ సుధీర్‌బాబు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

కొత్తపేట : యువత సన్మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధి, దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాలని ఎక్సైజ్ (ఎస్ఇబి) సిఐ కె.శ్రీనివాసరావు సూచించారు. విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణకుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.రాజు పర్యవేక్షణలో అక్రమ మద్యం నాటు సారా- నిర్మూలనపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత మత్తు పదార్ధాలకు, మద్యానికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.నాగేశ్వరరావు, అంకమురావు, డాక్టర్ డిసిహెచ్.పాపారావు, హెచ్ఎస్ఎన్ఎస్.పవన్‌కుమార్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడు అరెస్టు అప్రజాస్వామికం

రాజోలు : మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడిని సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టిడిపి పోలవరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం రాజోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారిపై ఈడి, ఐటి, సిబిఐ సంస్థలను ఉపయోగించి కక్షసాధింపులకు పాల్పడుతుంటే రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి ప్రతిపక్షాలపై దాడి చేస్తున్నదన్నారు. అయ్యన్నపాత్రుడు ఫోర్జరీ కేసుల్లో ఉంటే చట్టబద్దంగా చర్యలు తీసుకోవాలి గాని అమరావతి నుంచి సిఐడి పోలీసులు వెళ్లి అర్ధరాత్రి తలుపులు బద్దలుకొట్టి అరెస్టు చేయడం దారుణమన్నారు.

పిడింగొయ్యిలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ పిడింగొయ్యి సచివాలయం-1 పరిధిలోని బుచ్చయ్యనగర్‌లో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. బుచ్చయ్య నగర్‌లో 225 కుటుంబాలు, ప్రభుత్వంలో 380 కుటుంబాలను కలిశారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి లైట్లు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ సమస్యలను పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా చందన మాట్లాడారు. సిఎం ఆదేశాల మేరకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. తమకు గొర్రెలను సబ్సిడీపై అందించాలని పలువురు గొర్రెల పెంపకందారులు వారిని కోరారు. గొర్రెలు, మేకలు అభివృద్ధి కమిటీ ద్వారా సబ్సిడీ వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రాజు, చిన్నం ఆనంద్, ఎం.బంగారురాజు, జె.రాజు, వై.సాగర్‌బాబు, ఎం.రమణ, పి.మధవనాగేశ్వరరావు, ఎం.వెంకన్న, ఎస్.ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

జి.రాగంపేటలో న్యాయవిజ్ఞాన సదస్సు



పెద్దాపురం : మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జి.వెన్నెలయ్యనాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి.హర్ష ఎన్ ఆధ్వర్యంలో శుక్రవారం జి.రాగంపేటలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయవాదులు పలు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మడికి రాంబాబు, ఎస్.విశాలాక్షి, పారా లీగల్ వాలంటీర్లు ఆకుల మురళీకృష్ణ, నూతలపాటి అప్పలకొండ, మాసా చంద్రరావు, ఇతర న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

13న విశ్వబ్రాహ్మణుల వనసమారాధన

రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం వడ్రంగి పనివార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవగుప్తపు శ్రీనివాస్ అధ్యక్షతన నగరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నక్కా చిట్టిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ నెల 13న 10వేల మందితో బెస్ట్‌ప్రైస్ వద్ద గల చెరుకూరి వీర్రాజు తోటలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో అన్ని సంఘాల వారు కుటుంబ సభ్యులతో వచ్చి దీన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ మేరకు ముద్రించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పి.వీరబాబు, వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, నాయకులు వీరమల్ల సత్తిబాబు, తాళబత్తుల భాస్కరరావు, లోవరాజు, నక్క బుజి, పి.కోటేశ్వరరావు, నక్కా రమేష్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి

కాజులూరు : గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని డిఎల్‌డిఒ అడపా నారాయణమూర్తి ఆదేశించారు. శుక్రవారం జగన్నాథగిరి, పెనుమళ్ల, ఉప్పంగల గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బికెలు, గృహనిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు. అంగ్రంగి జగనన్న లేఅవుట్ గృహనిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలు పూర్తయితే బిల్లులు చెల్లించడానికి అవకాశం ఉంటుందన్నారు. నిర్మాణాలు చేసుకోకపోతే ఆ స్థలాలు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఇందిరాదేవి, పంచాయతీ కార్యదర్శులు ఈశ్వరి, సూర్యప్రకాష్, హౌసింగ్ అధికారులు ఉన్నారు.

పారదర్శకంగా భూముల రీసర్వే

కాకినాడ కార్పొరేషన్ : జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా చేపట్టిన భూముల రీసర్వే పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ కోరారు. స్మార్ట్‌సిటీ కార్యాలయంలో శుక్రవారం అడ్మిన్ కార్యదర్శులు, విఆర్‌ఒలు, ఇతర సిబ్బందికి ఈ అంశంపై మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇచ్చారు. సచివాలయాల వారీగా ఏ సర్వే నంబర్‌లో ఏ భూమి ఉంది? యజమాని ఎవరు? అసెస్‌మెంట్ నంబర్ ఏమిటి? అనే అంశాలను సమగ్రంగా సిద్ధం చేసి ఆయా సమాచారాన్ని సర్వేయర్లతో సరిచూసుకోవాలన్నారు. అనంతరం డ్రోన్ సర్వేకు సమాయత్తం కావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిప్యూటీ సిటీప్లానర్ హరిదాసు, అసిస్టెంట్ సిటీప్లానర్ నాగాజ్యులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు పని కల్పించండి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

గ్రామీణ ఉపాధి కూలీలకు పని కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలో జి.వేమవరం, గుత్తెనదీవి పంచాయితీ పరిధిలో ఉన్న అడ్డాలకాలువ వద్ద శుక్రవారం ఉపాధి కులీలతో సమావేశం నిర్వహించారు. కూలీలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ క్రాప్ హాలీడే కారణంగా పనుల్లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అయినా అధికారులు పట్టించు కోవట్లేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ను ప్రశ్నిస్తే పని లేకుండా చేస్తున్నారని తెలిపారు. రెక్కడితే కానీ డొక్కాడని తమకు పనులు కల్పించాలని కోరారు. కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. ఈనెల 24,25,26 తేదీలలో ముమ్మిడివరంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ముమ్మిడివపు సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమ్మిడి నాగేశ్వరరావు, సిహెచ్.వెంకటరెడ్డి, పద్మ, లావణ్య, ఎం.గౌరి, రామారావు పాల్గొన్నారు



సమావేశంలో పాల్గొన్న ఉపాధి కూలీలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

గాడిమొగ పంచాయతీ పరిధిలో రూ.18.70 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్ కామాడి గోవలక్ష్మి శంకుస్థాపన చేశారు. గాడిమొగ హైస్కూల్ వద్ద కాలువకు ఫెన్సింగ్, డ్రెయినేజీపై బల్లలు, సిసి డ్రెయిన్, పైపులైన్ తదితర పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇఒపిఆర్‌డి రమణ, ఉప సర్పంచ్ కె.లోకేష్, వార్డు సభ్యులు డి.నాగేంద్ర, పి.రాంబాబు, నల్లి అనంత లక్ష్మి, నాయకులు కె.మాతరాజు, వనుం నూకరాజు, ఆర్.సాగర్, ఇంజినీరింగ్ సిబ్బంది కరీమ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ గోవలక్ష్మి

వాటర్ ప్లాంట్‌ను ధ్వంసం చేయొద్దని ధర్నా

ప్రజాశక్తి - కాకినాడరూరల్

తూరంగి అల్లూరి సీతారామరాజు కాలనీలో వాటర్ ప్లాంట్‌ను ధ్వంసం చేయకుండా పార్క్ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడారు. తాగునీటి కోసం జరిగిన పోరాటాల కాలంలో 2010లో ఎంఎల్ఎ కురసాల కన్నబాబు మహాలక్ష్మి నగర్, డ్రైవర్స్ కాలనీ , అల్లూరి సీతారామరాజు కాలనీల్లో రూ.45 లక్షలతో మూడు వాటర్ ప్లాంట్లను నిర్మించారని తెలిపారు. నేడు అల్లూరి సీతారామరాజు కాలనీలో ప్లాంట్ భవనానికి మరమ్మతులు చేసి లైబ్రరీగా, కంప్యూటర్ శిక్షణా కేంద్రంగా ఆధునికీకరించాలని కోరారు. అంతేకాని ఆప్లాంట్‌ను ధ్వంసం చేసి దానిపై కమ్యూనిటీ హాలు నిర్మాణం చేస్తామనడం తగదన్నారు. కమ్యూనిటీ హాలుకోసం మంజూరైన రూ.10 లక్షలను దుర్వినియోగం చేకుండా పార్క్ స్థలంలో కమ్యూనిటీ హాలు నిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేపాడ శ్రీను, పుప్పాల గోవిందరాజులు , వేపాడ శ్రీనివాసు, కణితి రాంబాబు, బలసాడి నూకరాజు, దుర్గ, పోట్నూరి జయప్రకాష్, కణితి సతీష్, చిట్టిమేను అప్పలనర్స, ప్రసాద్, భవానీ, లక్ష్మీ, వేపాడ రాజా, మేడిశెట్టి దుర్గ, రత్నం, బలసాడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బీమా చెల్లింపులో పంట కోత ప్రయోగం కీలకం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పంటల బీమా పరిహారంల పంట కోతల ప్రయోగం కీలకమని కాకినాడ జిల్లా ఛీఫ్ ప్లానింగ్ అధికారి పి.త్రినాథ్ పేర్కొన్నారు. అచ్చంపేట ఆర్‌బికె పరిధిలో కొప్పవరంలో రైతు పేపకాయల శ్రీనివాసు పొలంలో పంట కోత ప్రయోగం చేపట్టారు. ఎకరాకు సుమారు 28 బస్తాలు దిగుబడి వచ్చినట్లు గుర్తించారు.ప్రతిగ్రామంలో నాలుగు పంట కోతల ప్రయోగాలు నిర్వహించి దాని ప్రకారం బీమా పరిహారం చెల్లిస్తామని సిపిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఒ దుర్గాప్రసాద్, ఎఇఒ ఎంవి.సతీష్, విఎఎ ఎంవివి.రమణ, రైతులు పాల్గొన్నారు

సత్యదేవునికి రూ.కోటి ఆదాయం

ప్రజాశక్తి - అన్నవరం

కార్తీకమాసం సందర్భంగా అన్నవరం సత్యదేవునికి తొలి ఏకాదశి శుక్రవారం రోజున సుమారు కోటి రూపాయలు ఆదాయం లభించింది. ఏకాదశి పర్వదినం కావడంతో అధికారులు భక్తుల రద్దీకి తగ్గట్టుగా గురువారం రాత్రి నుంచి సేవా టికెట్లు అందించారు. వ్రత మండపాలు వద్ద ఇబ్బందులు లేకుండా పురోహితులు 8,500 వ్రతాలు నిర్వహించారు. ఈ వ్రతాలు కారణంగా రూ.54 లక్షలు ఆదాయం లభించింది పదివేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. దేవస్థానం ఇఒ ఎన్‌విఎస్ఎన్.మూర్తి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. రద్దీ ఎక్కువ ఉండటంతో కొంత మంది చోరులు వారి చేతులకు పనిచెప్పారు. పలువురి వస్తువులు, నగదు దోపిడీకి గురయ్యారని పలువురు భక్తులు వాపోయారు. అయితే దీనిపై ఎవరూ ఫిర్యాదు చేయనట్టు సమాచారం.



సిఎం జగన్‌ను కలిసిన దొరబాబు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డిలో ఇథనాల్ పరిశ్రమ శంకుస్థాపనకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌ను ఎపి స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి చెల్లుబోయిన వేణుతో కలిసి సిఎంకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ముగిసిన శిక్షణ తరగతులు

సామర్లకోట రూరల్ : సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో మూడురోజులుగా జిల్లా పరిషత్, పంచాయతీరాజ్‌కు చెందిన జూనియర్ అసిస్టెంట్లకు, టైపిస్టులకు జరుగుతున్న శిక్షణ శుక్రవారంతో ముగిసింది. జాబ్ చార్టు ప్రకారం పే పిక్సేషన్, సిసిఎ రూల్స్, కాంట్రాక్టు రూల్స్, పెన్షన్ ఫిక్సేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. శుక్రవారం సమాచార హక్కు చట్టంపై రిటైర్డు ఇఒపిఆర్‌డి యు.సన్యాసిరావు అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఇటిసి ప్రిన్సిపల్, డిప్యూటీ సిఇఒ జె.వేణుగోపాల్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఐదు జిల్లాల ఉద్యోగులు, ఇటిసి ప్యాకల్టీలు, సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఎంపిక చేసిన ఆపద మిత్ర వలంటీర్లకు 3,4 బ్యాచ్‌లుగా సోమవారం నుంచి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ చెప్పారు.

100 రోజులు ఉపాధి పనులు కల్పిస్తాం

ప్రజాశక్తి - కాజులూరు

100 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించేందుకు కృషి చేస్తామని ఎపిఒ పి.తేజస్వి తెలిపారు. శుక్రవారం కోలంక సచివాలయ ఆవరణలో ఉపాధి పనులు గుర్తింపుపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఒ మాట్లాడారు. మండలంలో 23 గ్రామాల్లోనూ గ్రామ సభలు నిర్వహించామన్నారు. ముతుకుమిల్లి, మసానిపాలెం, పల్లిపాలెం గ్రామల్లో గ్రామసభలు నిర్వహించాల్సి ఉందన్నారు. మండలంలో 11 వేల జాబ్ కార్డులున్నాయన్నారు. వ్యవసాయ పనుల అనంతరం ఉపాధి పనులు కల్పించాలని పలువురు కోరారు. దీనిపై ఎపిఒ మాట్లాడారు. ఈ విషాయన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కోలంకలో 73 పనులు గుర్తించామని, 1800 జాబ్ కార్డులు ఉన్నాయన్నారు. పంచాయతీల తీర్మానం అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు పంపి ఆమోదం పొందిన తరువాత పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బల మౌనిక, ఎంపిటిసి సభ్యులు పంపన పద్మావతి, టెక్నికల్ అసిస్టెంట్ సరస్వతి, ఫీల్డ్ అసిస్టెంట్ మునీంద్రకుమారి పాల్గొన్నారు.

13న విశ్వబ్రాహ్మణుల వనసమారాధన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం వడ్రంగి పనివార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవగుప్తపు శ్రీనివాస్ అధ్యక్షతన నగరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నక్కా చిట్టిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ నెల 13న 10వేల మందితో బెస్ట్‌ప్రైస్ వద్ద గల చెరుకూరి వీర్రాజు తోటలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో అన్ని సంఘాల వారు కుటుంబ సభ్యులతో వచ్చి దీన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ మేరకు ముద్రించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పి.వీరబాబు, వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, నాయకులు వీరమల్ల సత్తిబాబు, తాళబత్తుల భాస్కరరావు, లోవరాజు, నక్క బుజి, పి.కోటేశ్వరరావు, నక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు పేరుతో సెల్‌ఫోన్ చోరీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పోలీసు పేరుతో సెల్‌ఫోన్ చోరీ చేసిన ఘటన మండలంలో బొబ్బర్లంకలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బొబ్బర్లంకు చెందిన జంగా సంధ్య బ్యారేజీ రోడ్డు పక్కన పూతరేకులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. ఒక గుర్తు తెలియని దుండగుడు నేను పోలీసునని, రాజమహేంద్రవరంలో మా సారు పూతరేకులు తెమ్మన్నారని నమ్మ బలికాడు. 30 బాక్సులు కావాలని చెప్పాడు. డబ్బులు ఫోన్‌పే చేస్తానంటూ చెప్పాడు. సంధ్య ఫోన్ నుంచి తన ఫోనుకు రూ.1 వేయమన్నాడు తన ఫోన్ పే నుంచి డబ్బులు వేస్తుండగా పాస్‌వర్డ్‌ను గమనించిన ఆ వ్యక్తం ఆమెను మాటల్లో పెట్టి ఫోన్ తీసుకుని పరారయ్యాడు. వెంటనే బ్యాంక్ ఖాతాను చూసుకోగా అందులో రూ.46వేలు మాయమైనట్టు గుర్తించింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

టైలరింగ్ షాప్‌నకు నిప్పు

ప్రజాశక్తి- కరప

మానసిక రుగ్మతతో బాధపడుతున్న ఒక వ్యక్తిలంగి గ్రామం కొప్పిశెట్టి వారి పేటలో టైలరింగ్ షాపునకు నిప్పు పెట్టాడు. దీంతో షాపులో ఉన్న కుట్టుమిషన్లు, దుస్తులు ఇతర సామగ్రి కాలిబూడిదయ్యాయి. కొప్పిశెట్టి లోవరాజు వికలాంగుడు. భార్యతో కలిసి టైలరింగ్ వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. అదే పేటలో నివసిస్తున్న ఒక వ్యక్తి మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో తన భార్యతో అక్రమ సంబంధం ఉన్న వ్యక్తికి దుస్తులు కుట్టాడనే నెపంతో గురువారం అర్ధరాత్రి లోవరాజు షాపునకు నిప్పుపెట్టాడు. స్థానికులు ఆ వ్యక్తిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. రోడ్డున పడ్డ లోవరాజు కుటుంబాన్ని మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి పరామర్శించారు. ఆర్థిక సాయం అందించి ధైర్యం చెప్పారు. వారి వెంట మాజీ ఎంపిపి జి.శీనివాసరావు, బొంగా సింహాద్రి తదితరులున్నారు.

'చెత్త' ట్రాక్టర్ల వేలం ఎప్పుడు?

పంచాయతీ ఆదాయానికి గండి

ఆవరణలోనే వదిలేసిన వైనం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

ధవళేశ్వరం పంచాయతీ తీరుపై స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ ఆవరణ పాతసామన్ల షాపును తలపిస్తోంది. పనికిరాకుండా ఉన్న చెత్త ట్రాక్టర్లు, చెత్త రిక్షాలను పంచాయతీ ఆవరణలోనే వదిలేశారు. గతంలో పంచాయతీకి సంబంధించిన మార్కెట్‌లో ఆసీల వేలంతో పాటు పాత చెత్త ట్రాక్టర్లు, పాత దినపత్రికలకు సంబంధించి వేలం ప్రకటన



ఇచ్చారు. అయితే పాత చెత్త ట్రాక్టర్లకు మాత్రం వేలం వేయకుండా వదిలేశారు. అవి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ మరింత శిథిలమవుతున్నాయి. పంచాయతీ ఆవరణ పాత ఇనపసామానుల దుకాణాన్ని తలపిస్తోంది. ఏకంగా పదుల సంఖ్యలో పనికిరాని చెత్త ట్రాక్టర్లు పంచాయతీ ఆవరణలోనే సాక్షాత్కారమిస్తున్నాయి. ధవళేశ్వరం పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి వచ్చినా ఇంకా వీటిపై దృష్టిపెట్టకపోవడంపై పలు విమర్శలు వినిపస్తున్నాయి. ఇప్పటికైనా పాత ట్రాక్టర్లకు, ట్రై రిక్షాలకు తక్షణం వేలం నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.



డాక్యుమెంట్లు పోయినవి

నడకుదురు సుబ్రహ్మణ్యం, S/o. పాముల నరసింహారావు, రాజమండ్రి రూరల్, బొమ్మూరు, డోర్ నెం. 4-88/2 అను నాకు బొమ్మూరు గ్రామపంచాయితీ సర్వే నెం. 7/2 పూరా య. 1.00ట్లు భూమికి లే-అవుట్ కాబడిన లేఅవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం.7 మరియు 8ర్లు ప్లాటు దాఖలా 382.9లు స్థలంలో మధ్య చ॥గ॥ 90లు భూమి కలదు. దీనికి సంబంధించిన నా సైట్ అమ్మదలచి ధవళేశ్వరం క్యారీ కెనాల్ వద్దకు వెళ్ళి తిరిగి బొమ్మూరు వచ్చుచుండగా హార్లిక్స్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి నా బండిలో ఉన్నటువంటి కవర్ పడిపోయినది. అందులో నా సైటుకు సంబంధించి రెండు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ కలవు. వివరాలు **(1) 5224/1992 మరియు (2) 1643/1985.** దయచేసి దొరికినవారు ఈక్రింది చిరునామాకు తెలియజేయగలరు.

నడకుదురు సుబ్రహ్మణ్యం
S/o. పాముల నరసింహారావు
బొమ్మూరు, రాజమండ్రి రూరల్
సెల్: 9985235820

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S.No. 945/2021
I.A. No. 311/2021

Between:
Yedida Sri Sai Madhavaryulu, S/o. Y.S.L.N.Acharyulu, Hindu, 40 Years, Seethampeta, D.No. 17-1-5, Rajahmundry. ...వాది

AND

1) Smt. Madderala Srivalli, W/o. Late Bala Rama Krishna Venkata Subramanya Narasimha Murthy, Hindu, 56 Years, D.No. 3-7-16, Ramnagar, Nidadavolu-534301.

2) Smt. Madderala Lakshmi Saranya, W/o. Late Naga Brahma Venkata Satya Sai Sudhakarudu, @ MSS Sudhakarudu, Hindu, 25 Years, D.No. 3-7-16, Ramnagar, Nidadavolu-534301. ...ప్రతివాదులు

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయు చున్నారు. కావున **ది.24-11-2022 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదీ ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

బి.సీతారామయ్య
బి.లక్ష్మీనారాయణ
రాజమండ్రి, 02-11-2022
అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరము

O.S. No. 402/2020

Between:
గుండాబత్తుల శ్రీలక్ష్మి మరియు మరియొకరు **-వాదులు**

మరియు

కుంపట్ల గోపాలకృష్ణ మరియు ఇతరులు **-ప్రతివాదులు**

To:
D-6: అడబాల శ్యామ్‌కుమార్, S/o. సూర్యనారాయణ, హిందు, వయస్సు 28 సం॥లు, డోరు నెం. 42-6-49, రెడ్డి సూర్యారావు వీధి, కొత్తపేట, రాజమహేంద్రవరము.

పై నెంబరు దావాలో 6వ ప్రతివాది అయిన మీరు పై కోర్టు వారి నుండి అనేకమార్లు నోటీసు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుట వలన శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని **ది. 30-11-2022 తేదీకి** వాయిదా వేసినారు. కావున ఆరోజున **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు మీరు స్వయంగా గాని, లేదా మీ లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 30-11-2022

J.B.S.BAPUJI
Advocate for Plaintiff
Rajamahendravaram
Cell: 9866472266

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు :: కాకినాడ

M.V.O.P.No.53/2021

బిట్వీన్:
అజ్జారపు శేషావతారం అండ్ అదర్స్ **...పిటీషనర్సు**

అండ్

షేక్ మహ్మద్ ఆలీ అండ్ అదర్స్ **...రెస్పాండెంట్సు**

R-2: కోలాటి రాజశేఖర్, తండ్రి: భైరవ స్వామి, డో.నెం. 60-10-8, జగన్నాయక్ పూర్, కాకినాడ, కాకినాడ జిల్లా. (కారు ఓనర్ కారు నెం. AP 37 BX 4419)

పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు నోటీసులు అమలు నిమిత్తం **ది.14-11-2022వ తేదీన వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు.** లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

కె.వి.భద్రరావు, కె.శ్రీవాణి,
కె.ఎస్.చంద్రరావు,
పిటీషనరు న్యాయవాదులు,
కాకినాడ. సెల్: 94401 77063

In The Court Of The VI Addl. Dist. Judge : Kakinada

I.A.No. 548/2019
A.S.No. 179/2019

Between:
Shaik Phir Bhi
...Petitioner /Claimpetitioner

AND

Gadusukurti Satyanarayana (Died) and others
...Respondents

TO:
4) Mamidi Jyothi, W/o. (Late) Jeevan Kumar, Age 40 Years, House Wife, Kameswari Nager, Near Kothapeta Market, Kakinada.
6) Mamidi Roshini Miriam, D/o. (Late) Jeevan Kumar, Age 23 Years, Kameswari Nager, Near Kothapeta Market, Kakinada.

పై నెంబరు అప్పీలునందు 4వ మరియు 6వ రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు నుండి నోటీసుల పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయునది పై నెంబరు అప్పీలులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ **ది.08-11-2022వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుయజేసుకోవలెను.**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.ఎస్.ఎం.రాజు
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 96767 54448

సత్తిబాబుకు పలువురి సంతాపం

ప్రజాశక్తి- తాళ్లరేవు

అకాల మరణం చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కొండమూరి సత్తిబాబు (బీబులు)కు పలువురు సంతాపం తెలిపారు. ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, అమలాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి గంటి హరీష్‌మాథూర్, సత్తిబాబు భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ మందాల గంగసూర్యనారాయణ, టిడిపి నాయకులు మోపూరి వెంకటేశ్వరరావు తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ఒరిజినల్ లింక్ దస్తావేజులు పోయినవి

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, ది. 20-10-2022వ తేదీన తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ కాతేరు బిక్కిన అప్పారావు తోట, డో.నెం. 1-377 నివాసి అయిన శ్రీ నూనె సుబ్రహ్మణ్యం, S/o. (లేటు) సత్యనారాయణ, వయస్సు 40 అయిన ఆసామి వారి సొంత కార్యక్రమానికి కాతేరు నుండి దేవిచౌక్ ప్రయాణం చేసి తిరిగి తాను నివాసానికి వెళ్ళుచుండగా వారి యొక్క స్థిరాస్తి సంబంధిత దస్తావేజులు యొక్క **ఒరిజినల్ లింక్ దస్తావేజులు అయిన Regd. Doc. Nos: 2376/2006, 5265/2001 & 6684/2006** ఆచూకీ లేకుండా పోయినవి. ఈ పైన తెలిపిన నెంబర్లు గల దస్తావేజులు ఎవరికైనా లభించిన యెడల ఈక్రింది అడ్రసునకు తెలియపరచి ఇవ్వవలసినదిగా ఇందుమూలముగా కోరుచున్నాము.

మంత్రి గణపతి, అడ్వకేటు
డో.నెం. 63-01-07, క్వారీ మార్కెట్ సెంటర్
రాజమండ్రి-533101, సెల్: 9347871311

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: కొవ్వూరు

ఓ.ఎస్.నెం. 130/2022

బిట్వీన్:
అయినపర్తి దుర్గా ప్రసాద్, తండ్రి: చిన సూర్యారావు, డో.నెం. 2-21, రజక వీధి, మలకపల్లి గ్రామం, తాళ్ళపూడి (మం) *...వాది*

మరియు

1) షేక్ హసీనా, భర్త: ఖరీముల్లా, 43 సం॥లు వయస్సు, డో.నెం. 7-206, మలకపల్లి గ్రామం, తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా. ***...ప్రతివాది /ప్రతివాదులు***

ప్రకటన

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినప్పటికీ వాటిని మీరు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తరువుల ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా తెలియ చేయడమైనది. సదరు దావా సంగతుల మీద మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నా **ది.14-11-2022 తేదీన ఉదయం 10:30 గం॥లకు కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది.** లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

బొబ్బా భారతి
అడ్వకేట్, కోడూరి వారి వీధి,
కొవ్వూరు. సెల్: 94907 18855

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: కొవ్వూరు

ఓ.ఎస్.నెం. 136/2022

బిట్వీన్:
కూచిపూడి కమల, భర్త: రామచంద్రరావు, 75 సం॥లు వయస్సు, డో.నెం. 2-84, మలకపల్లి గ్రామం, తాళ్ళపూడి (మం), తూ॥గో॥జిల్లా. *...వాది*

మరియు

1) షేక్ ఖరీముల్లా, తండ్రి: ఖాధర్, 47 సం॥లు వయస్సు, డో.నెం. 7-206, మలకపల్లి గ్రామం, తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా.

2) షేక్ హసీనా, భర్త: ఖరీముల్లా, 43 సం॥లు వయస్సు, డో.నెం. 7-206, మలకపల్లి గ్రామం, తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా. ***...ప్రతివాది /ప్రతివాదులు***

ప్రకటన

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినప్పటికీ వాటిని మీరు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున శ్రీకోర్టు వారి ఉత్తరువుల ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా తెలియ చేయడమైనది. సదరు దావా సంగతుల మీద మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నా **ది.14-11-2022 తేదీన ఉదయం 10:30 గం॥లకు కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది.** లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

బొబ్బా భారతి
అడ్వకేట్, కోడూరి వారి వీధి,
కొవ్వూరు. సెల్: 94907 18855

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: కొవ్వూరు

ఓ.ఎస్.నెం. 133/2022

బిట్వీన్:
కూచిపూడి రామచంద్రరావు, తండ్రి: బసవయ్య, 79 సం॥లు వయస్సు, డో.నెం. 2-84, మలకపల్లి గ్రామం, తాళ్ళపూడి (మం), తూ॥గో॥జిల్లా. *...వాది*

మరియు

1) షేక్ ఖరీముల్లా, తండ్రి: ఖాధర్, 47 సం॥లు వయస్సు, డో.నెం. 7-206, మలకపల్లి గ్రామం, తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా.

2) షేక్ హసీనా, భర్త: ఖరీముల్లా, 43 సం॥లు వయస్సు, డో.నెం. 7-206, మలకపల్లి గ్రామం, తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా. ***...ప్రతివాది /ప్రతివాదులు***

ప్రకటన

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినప్పటికీ వాటిని మీరు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున శ్రీకోర్టు వారి ఉత్తరువుల ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా తెలియ చేయడమైనది. సదరు దావా సంగతుల మీద మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నా **ది.14-11-2022 తేదీన ఉదయం 10:30 గం॥లకు కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది.** లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

బొబ్బా భారతి
అడ్వకేట్, కోడూరి వారి వీధి,
కొవ్వూరు. సెల్: 94907 18855